# "నో డ్యూ సర్టిఫికెట్" తీసుకుంటున్నారా..?

## లేకపోతే ఇబ్బందులు

**టి మీడియా ,మే 17, ఢిల్లీ బ్యూరో :**

ఇల్లు కట్టుకోవడానికి, చదువుకోవడానికి, కారు కొనడానికి.. ఇలా ఇతర అవసరాల కోసం చాలా మంది రకరకాల రుణాలు తీసుకుంటుంటారు. ఇక లోన్? తీసుకున్నాక కొన్నేళ్ల కాలానికి దానిని పూర్తిగా చెల్లించేస్తారు. ఇక డబ్బులు మొత్తం కట్టేయగానే ఓ పని అయిపోయిందని, లోన్? తీరిపోయిందని రిలాక్స్? అవుతుంటారు. అయితే, ఇక్కడే ఓ విషయం గుర్తించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. డబ్బులు చెల్లించగానే లోన్? పూర్తైనట్లు కాదని.. రుణ సంస్థల నుంచి ఎలాంటి బకాయిలూ లేవని ధ్రువీకరణ పత్రంను పొందడం ముఖ్యమంటున్నారు. అసలు నో డ్యూ సర్టిఫికెట్? అంటే ఏమిటి? దీన్ని ఎలా తీసుకోవాలి? నో డ్యూ? సర్టిఫికెట్ తీసుకోవడం వల్ల ప్రయోజనాలేంటి, తీసుకోకపోవడం వల్ల కలిగే ఇబ్బందులేంటి అనే విషయాలను ఇప్పుడు చూద్దాం.




**నో డ్యూ సర్టిఫికెట్ అంటే ఏమిటి**

లోన్‌కు సంబంధించి చివరి ఈ ఎం ఐ చెల్లించిన తర్వాత రుణగ్రహీతకు బ్యాంకు జారీ చేసే ఒక అధికారిక రసీదునే నో డ్యూ సర్టిఫికెట్? అంటారని నిపుణులు చెబుతున్నారు. లోన్ తీసుకున్న వ్యక్తి తన బకాయిలన్నింటినీ తిరిగి చెల్లించారని ఈ పత్రం ధ్రువీకరిస్తుంది. రుణగ్రహీత వైపు నుంచి ఎటువంటి పేమెంట్స్ పెండింగ్‌లో లేవని ఈ సర్టిఫికేట్ స్పష్టంగా తెలియజేస్తుందని.. భవిష్యత్తులో రుణానికి సంబంధించి బ్యాంకు ఏదైనా వివాదాన్ని లేవనెత్తిన పక్షంలో ఇది ఆ వ్యక్తికి రక్షణ కల్పిస్తుందని వివరిస్తున్నారు.

**క్రెడిట్ స్కోరుపై ప్రభావం**

నో డ్యూ? సర్టిఫికెట్ రుణగ్రహీతల క్రెడిట్ స్కోర్‌పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. లోన్? తీసుకున్న వ్యక్తి రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, బ్యాంకు ఆ విషయాన్ని క్రెడిట్ సంస్థలకు తెలుపుతుందని.. క్రెడిట్ బ్యూరో రుణగ్రహీతకు సంబంధించిన క్రెడిట్ రిపోర్ట్‌లో లోన్?కు సంబంధించిన వాస్తవ స్థితిని అప్?డేట్? చేస్తుందని అంటున్నారు. దీనివల్ల రుణగ్రహీతకు సంబంధించిన రుణ అర్హత పెరిగి, అతని క్రెడిట్ స్కోరు మెరుగుపడుతుందని.. బకాయిలు క్లియర్‌గా ఉండడం వల్ల భవిష్యత్తులో రుణాలు పొందడం మరింత సులభమవుతుందని చెబుతున్నారు.

**నో డ్యూ సర్టిఫికెట్ లేకపోతే కలిగే నష్టాలు**

లోన్? డబ్బులు పూర్తిగా చెల్లించిన తర్వాత చాలా మంది ఈనో డ్యూ? సర్టిఫికెట్ తీసుకోరు. అయితే రుణం క్లియర్? చేశాక ఈ పత్రాన్ని తప్పక తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. లోన్? తీర్చిన తర్వాత ఈ సర్టిఫికెట్? తీసుకోకపోవడం వల్ల చట్టపరంగా, ఆర్థికంగా అనేక సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అవేంటంటే..

**భవిష్యత్ రుణాలకు ఆటంకం**

లోన్? డబ్బులు చెల్లించిన తర్వాత నో డ్యూ? సర్టిఫికెట్ తీసుకోకపోతే.. క్రెడిట్ బ్యూరోల రికార్డుల్లో మీ రుణ అకౌంట్? క్లోజ్ అయినట్లుగా ఉండదని, యాక్టివ్?లో ఉన్నట్టే చూపిస్తుందని అంటున్నారు. ఈ స్థితి మీ క్రెడిట్ స్కోరును, కొత్త రుణాలు పొందే అవకాశాలను తగ్గేలా చేస్తుందని హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో మీకు వేరే లోన్? కావాలనుకున్నప్పుడు పాత లోన్?కు సంబంధించిన నో డ్యూ? సర్టిఫికెట్ సమర్పించకపోతే, కొన్ని బ్యాంకులు రుణ దరఖాస్తును పరిగణనలోకి తీసుకోకపోవచ్చంటున్నారు.

**ఆర్థిక ఇబ్బందులు**

లోన్? పూర్తైన తర్వాత బ్యాంకు నుంచి మీకు నో డ్యూ? సర్టిఫికెట్ అందకపోతే, ఇంకా రుణం ఉందని, మళ్లీ తిరిగి చెల్లించమని అడిగే అవకాశాలున్నాయంటున్నారు. ఎందుకంటే నో డ్యూ? సర్టిఫికెట్? తీసుకోకపోతే మీ లోన్ అకౌంట్?? క్లోజయినట్లుగా ఉండదు. దీనివల్ల బ్యాంకు మీకు వడ్డీ, జరిమానాలను చెల్లించమని కోరవచ్చు. ఈ పరిస్థితి ఆర్థిక నష్టానికి దారితీసేలా చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా, మీ రుణ చెల్లింపులపై మీరు క్లెయిమ్ చేసిన పన్ను మినహాయింపుల ప్రయోజనాలను కూడా కోల్పోయే అవకాశం ఉంటుందంటున్నారు.

**చట్టపరమైన ఇబ్బందులు**

మీరు లోన్? పూర్తిగా చెల్లించి కూడా నో డ్యూ? సర్టిఫికెట్ పొందనట్లయితే చట్టపరమైన ఇబ్బందులను కూడా ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. నో డ్యూ? సర్టిఫికెట్ లేకపోతే, బ్యాంకులకు మీరు బకాయిలు పూర్తిగా చెల్లించారని నిరూపించడానికి మీ వద్ద ఎటువంటి చట్టపరమైన రుజువు ఉండదని.. దాంతో వారికి డబ్బు బాకీ ఉన్నారని రుణ సంస్థ వాదించి, మీపై చట్టపరమైన చర్యలను కూడా ప్రారంభించవచ్చంటున్నారు. ఇలాంటివి మానసిక ఒత్తిడిని, ఇబ్బందిని కలిగిస్తాయంటున్నారు. అదే విధంగా మీ దగ్గర రుణ క్లియరెన్స్‌కు సంబంధించిన నో డ్యూ? సర్టిఫికెట్ లేకపోతే బ్యాంకుకు మీరు పెట్టిన తాకట్టు ఆస్తులపై హక్కు ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి, రుణం కోసం హామీగా తాకట్టు పెట్టిన మీ ఆస్తిని బదిలీ చేయడంలో లేదా విక్రయించడంలో కూడా మీరు ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందని చెబుతున్నారు.

**నో డ్యూ? సర్టిఫికెట్ ఎలా పొందాలి?**

లోన్?కు సంబంధించి రుణగ్రహీత చివరి ఈఎంఐ చెల్లించిన తర్వాత, బ్యాంకు అతని లోన్? అకౌంట్?ను క్లోజ్? చేసి మెయిల్ లేదా కొరియర్ లేదా రెండింటి ద్వారా బకాయిలు లేవని నో డ్యూ? సర్టిఫికెట్ జారీ చేస్తుంది. ఒకవేళ అనుకోని కారణాల వల్ల రుణగ్రహీతకు ఈ సర్టిఫికేట్ అందకపోతే, వారు నెట్ బ్యాంకింగ్ ద్వారానో డ్యూ? సర్టిఫికెట్ కోసం అప్లై చేసుకోవచ్చంటున్నారు. రుణగ్రహీతలు అవసరమైన పత్రాలతో పాటు బ్యాంకు శాఖలో నేరుగా కూడా దీని కోసం దరఖాస్తును సమర్పించవచ్చంటున్నారు. అయితే నో డ్యూస్? సర్టిఫికెట్? కోసం మీ రుణ ఖాతాను మూసివేసినాక వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవడం మంచిదంటున్నారు.

## వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

- **కొమ్ము చెన్నకేశవులు మాదిగ**

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా వ్యాప్తంగా మాదిగ సమాజం ఎన్నో ఏళ్ల పోరాటాలతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి, యువత సద్వినియోగం చేసుకొని విద్య, ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి రంగాలలో ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు. అదివారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఌ అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, నాయకులు రాజానగరం రాజేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను



అందిపుచ్చుకునేందుకు మాదిగ సమాజంలో విద్య, ఉద్యోగాలపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఈ దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే, రాబోయే జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించారు. ఇంకా గ్రామ కమిటీలు, జెండా దిమ్మలు లేని ప్రాంతాల్లో ఈ నెల 25వ తేదీ నుండి 40 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమంగా జెండా దిమ్మల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలపల్లి మన్యం మాదిగ, మీసాల నాగరాజు మాదిగ, మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, మచ్చ తిరుపతి మాదిగ, చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ, పెద్దమందడి మండల కన్వీనర్ వెంకట్ రాములు మాదిగ, ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్ష ఏదైనా జాగృతి కళాశాల నెంబర్ వన్

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**

టీజీ – ఈఏపిసిఈటీ 2026(టీజీ ఈఏపీసీఈటీ – తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)ఫలితాలలో మా జాగృతి కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో సిహెచ్. అర్జున్ 4445 ర్యాంకు , రాహుల్ 4972 ర్యాంకులు సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించి జిల్లా నెంబర్ వన్ గా నిలిచారు అదే విధంగా మీనా 13363, అగ్రికల్చర్ విభాగంలో కే. శిల్ప 10564, ఎన్. అర్చన 14698, వంటి అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించారు, 5 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇద్దరు, 15 వేల లోపు ర్యాంకులు ఐదుగురు, 30 వేల లోపు ర్యాంకులు 15 మంది విద్యార్థులు, ర్యాంకులు సాధించడం జరిగింది టీజీ – ఈఏపిసిఈటీ లో 123 మంది కోచింగ్ తీసుకోగా 96 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో అర్హత సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు శ్యామ్ కుమార్, సత్యనారాయణ , భాస్కర్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం, బొకె, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, మాట్లాడుతూ ఇంటర్ విద్య అంటే కేవలం ఐపిఈ మార్కులే కాదు జేఈఈ, నీట్, టీజీ – ఈఏపిసిఈటీ అని చెప్పారు మా కళాశాల విద్యార్థులు ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా రెగ్యులర్ ఇంటర్ విద్యతో పాటు జేఈఈ, నీట్, టీజీ – ఈఏపిసిఈటీ బ్యాచులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాధారణ విద్యార్థులతో రాష్ట్ర, జాతీయ స్థాయి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అదే విధంగా ఐపిఈ పాస్ పర్సెంటేజ్ లో కూడా నెంబర్ -1 స్థాయిలో ఉంది అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయడం ఏమనగా తక్కువ మంది విద్యార్థులతో కార్పొరేట్ ప్రణాళికా మెటీరియల్ తో 26 సంవత్సరాల అనుభవం గల కార్పొరేట్ స్థాయి అధ్యాపకులతో జేఈఈ, నీట్, టీజీ – ఈఏపిసిఈటీ బ్యాచులను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుంది, దీనికి నిదర్శనమే పై ఫలితాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## వడదెబ్బ తో వ్యక్తి మృతి

- **కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**



**టీ మీడియా, మే 18, కొణిజర్ల :**

మండలంలోని గుబ్బగుర్తి గ్రామానికి చెందిన పొన్నెబోయిన శ్రీను (40) ఉదయం వడదెబ్బ తో ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న శ్రీను హఠాన్మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య విజయతో పాటు ఇద్దరు చిన్న కుమార్తెలు శ్రీలక్ష్మి (12), ఉమా మహేశ్వరీ (10) ఉన్నారు. కుటుంబం ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితిలో ఉండగా, శ్రీను మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, శ్రీను కుటుంబం రోజువారీ కూలి పనులపై ఆధారపడి జీవనం సాగించేది. ఇప్పుడు కుటుంబ పోషణ, పిల్లల చదువులు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఈ నేపథ్యంలో దాతలు, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కూడా ప్రత్యేక సహాయం అందించాలని కోరుతున్నారు. సెల్ నెంబర్ 9949838307



## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మేలు

- **డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రం లోని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నివాసంలో 111 మంది లబ్ధిదారులకు 28 లక్షల 20 రెండు వేల రూపాయల విలువ గల చెక్కులను డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పంపిణీ చేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేసుకోలేని వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని అన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతూ, వారి ఆరోగ్యానికి కొండంత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్నామని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, చిన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి దేవన్న యాదవ్ , చంద్రశేఖర్ , వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, ఆవుల చంద్రశేఖర్, గంగాధర్, పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు, ఎత్తం చరణ్ రాజ్, గట్టు మన్యం, మద్దిలేటి శ్రీరంగాపురం సర్పంచ్, చిట్టిబాబు పెద్ద మునగల్చేడు సర్పంచ్, ఈశ్వర్ రెడ్డి, ఎంట్ల రవి, యుగంధర్ రెడ్డి,కొండన్న,బాల్ రాజు, సత్యం, బాలచందర్, రఘు, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం

- **ట్రాక్టర్ ఢీకొని బైక్ రైడర్ అక్కడికక్కడే మృతి**

**టి మీడియా ,మే 17, బోనకల్:**

బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి ఒక ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. ప్రమాదం జరిగిందిలా..పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తల్లడ మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన అంజయ్య కుమారుడు లింగం నరసింహారావు తన మోటార్ సైకిల్ వత్సవాయి గ్రామం నుండి బోనకల్ వైపు వెళ్తున్నాడు. రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో బోనకల్ సమీపంలోకి రాగానే, బోనకల్‌కు చెందిన బండి నాగేశ్వరరావు అనే వ్యక్తి తన ట్రాక్టర్‌ను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చాడు. ముందర వెళ్తున్న మరో వాహనాన్ని రాంగ్ రూట్ (తప్పు వైపు) నుండి ఓవర్‌టేక్ చేసే క్రమంలో, ఎదురుగా వస్తున్న నరసింహారావు బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. అక్కడికక్కడే మృతిఈ ఘోర ప్రమాదంలో బైక్ రైడర్ లింగం నరసింహారావు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. రక్తస్రావం ఎక్కువగా కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.



**రంగంలోకి దిగిన పోలీసులు**

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న బోనకల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం మధిరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడైన డ్రైవర్ బండి నాగేశ్వరరావును చట్టపరమైన చర్యల కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మురళీనగర్ వైపు వెళ్లే రహదారిలో ఈ ప్రమాదం జరగడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

## షట్టర్ల కుంభకోణంతో ఆయకట్టుపై నీలినీడలు

- **వంశధార సమస్య తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు**

**టి మీడియా ,మే 17, శ్రీకాకుళం :**

పుష్కరంన్నర దాటింది. కుంభకోణం తేలలేదు! షట్టర్లు బిగించడం లేదు! ఇనుము తుప్పు పట్టింది! నీళ్లన్నీ సముద్రం పాలు అవుతున్నాయి! రైతులు గగ్గోలు పెడుతున్నారు! ఇదీ వంశధార ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల పరిస్థితి. దీంతో రైతుల కష్టాలు తీర్చేందుకు కూటమి సర్కార్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. 2.10 లక్షల ఎకరాలపై నీలినీడలు తొలగించేందుకు సిద్ధమైంది. సీఐడీ కోర్టులో అనుమతి తీసుకుని సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. వంశధార ప్రాజెక్టు షట్టర్ల కుంభకోణం ప్రభావంతో ఆయకట్టుపై పడ్డ నీలినీడలు తొలగిపోయేందుకు అడుగులు పడుతున్నాయి. కుంభకోణం వల్ల సుమారు దశాబ్దంన్నర కాలానికి పైగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టులో ఎడమ, కుడి కాలువల్లో షట్టర్లు ఏర్పాటు కాలేదు. అవసరమైన పనులూ చేయలేదు. సీజ్ చేసిన 971 టన్నుల ఇనుమూ వృథాగా పడి ఉంది. అయినా కేసు కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో సీఐడీ న్యాయస్థానం నుంచి అనుమతి తీసుకొని ఇనుమును సద్వినియోగం చేసుకొని, కాలువలపై పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. శ్రీకాకుళం జిల్లా హిరమండలం వద్ద వంశధార నదిపై గొట్టా బ్యారేజీని 1971లో ప్రారంభించి 1977లో పూర్తి చేశారు. ప్రాజెక్టు కింద కుడి ప్రధాన కాలువ 52 కిలోమీటర్ల పరిధిలోని 63 వేల 276 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కట్టారు. ఎడమ ప్రధాన కాలువను 104 కిలోమీటర్ల పొడవుతో లక్షా 48,280 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిర్మించారు. 2006 నుంచి 2008 మధ్య వంశధార ప్రాజెక్టు సర్కిల్ పరిధిలో 5 డివిజన్లలో షట్టర్ల బిగింపు, కాలిబాట వంతెనల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారు. పనులకు 2031 ఒప్పందాలు కుదర్చుకున్నారు. రూ.73.81 కోట్ల ఒప్పంద విలువతో పనులు చేపట్టారు. వెయ్యి 29 పనులకు రూ.31.81 కోట్లు మూడు గుత్తేదారు సంస్థలకు చెల్లింపులూ చేశారు. ఆ తర్వాత షట్టర్ల కొనుగోళ్లలో అవకతవకలు వెలుగు చూశాయి. రూ.13.41 కోట్లు రికవరీ చేయాలని విజిలెన్సు ఆదేశించింది. జలవనరుల శాఖ అధికారులను, ఉద్యోగులను 30 మందిని అప్పట్లో సస్పెండ్ చేసింది. మొత్తం 403 ఒప్పందాలు రద్దు చేసింది. 2011లో కేసును సీఐడీకి బదిలీ చేశారు. 2,10,510 ఎకరాల రైతులకు ప్రయోజనం: హిరమండలం వంశధార ప్రాజెక్టు నిర్మాణ డివిజన్‌లోని సిటీపేట గోదాంలో 421.76 టన్నుల మెటీరియల్ ఉంది. ప్రాజెక్టు నిర్వహణ డివిజన్ పరిధిలో మూడు చోట్ల 500 టన్నులు, వంశధార ప్రధాన కాలువ, టెక్కలి నీటి పారుదలశాఖ కాంపౌండ్‌లో 49.90 టన్నులు ఉంది. వంశధార 5 డివిజన్ల పరిధిలో ఎడమ, కుడి కాలువ పరిధిలోని ఓటీ స్లూయిస్‌లు, ఎస్కేప్‌లను పరిగణనలోకి తీసుకొని 566 షట్టర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని అధికారులు తేల్చారు. ఈ పనులు పూర్తి చేస్తే కాలువల చివరి ఆయకట్టుకూ నీళ్లు సులభంగా ప్రవహించి 2,10,510 ఎకరాల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ పనులకు సంబంధించిన గుత్తేదారు సంస్థలు 2022లోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. తాము పనులు చేసినందున రూ.33.44 కోట్లు 18 శాతం వడ్డీతో చెల్లించాలని రిట్ పిటిషన్ దాఖలు చేశాయి. వారి వాదన అర్థరహితమని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తెలియజేయడంతో ఆర్బిట్రల్ ట్రైబ్యునల్‌లో తేల్చుకోవాలని హైకోర్టు ఆదేశించింది. మెటీరియల్‌ను అంచనా వేసేందుకు ఎంబుక్, ఒప్పంద పుస్తకాలు, సంబంధిత రికార్డులు తిరిగి ఇప్పించాలని కోరాల్సి ఉందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇందుకు అనుగుణంగా సీఐడీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి లభించింది. అవసరమైన న్యాయవాదినీ నియమించారు. షట్టర్ల సమస్య కొలిక్కి వచ్చేవరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు.



## హామీల అమలుకు పోరాట కార్యాచరణ

- **ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నీరజ, లతాదేవి**

**టీ మీడియా, మే 18,వైరా:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి దశల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వైరాలో జరిగిన మహిళా సమాఖ్య 22వ మహాసభ నిర్ణయాలు, తీర్మానాలను నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మహాసభకు 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, కార్పోరేషన్కు ప్రాతినిథ్యం వహిస్తూ 500 మంది ప్రతినిధులు హాజరైనట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందని సమస్యలకు సంబంధించి 14 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు పలు హామీలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు మినహా మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదని నీరజ, లతాదేవి లు తెలిపారు. తులం బంగారం, మహిళలకు రూ.2,500 ప్రతి నెల ఖాతాల్లో జమ చేయడం, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కేంద్రం గ్యాస్, పెట్రో ధరలను పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారిందని పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.



**నూతన కమిటీ ఎన్నిక**

మహిళా సమాఖ్య 22వ మహాసభలో 72 మందితో జిల్లా కౌన్సిల్ను, 22 మందితో కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. అధ్యక్షురాలిగా బత్తినేని నీరజ, కార్య నిర్వాహక అధ్యక్షురాలిగా సిహెచ్ సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి లతాదేవి, ఉపాధ్యక్షులుగా నల్లమోతు శైలజ, సుశీల, జమ్ముల లక్ష్మి, పుచ్చకాయల శ్రీదేవి, ఓరుగంటి ప్రమీల, కూచిపూడి ఉమ, ఖాజాబీ, నాగటి తిరుపతమ్మ, మచ్చా పద్మ, కొమ్మినేని సుజాత, కోరం కాటమ్మ లు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండి శ్రీజ లోకేష్, కార్యదర్శులుగా మందడపు రాణి, కర్నాటి నళిని, అనంతుల శారద, గునగంటి సరోజిని, మెళ్లచెరువు లలిత, పావులూరి శ్రీలత, యంగల కృష్ణవేణి, ఎస్కె బేగం లు ఎన్నిక కాగా కోశాధికారిగా రంజాన్బీ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలోమహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పోటు కళావతి, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, దండి శ్రీజ లోకేష్, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన 2002 బ్యాచ్ విద్యార్థులు

- **మృతురాలి కుటుంబానికి రూ.16 వేల ఆర్థిక సాయం**

**టీ మీడియా,మే17,సింగరేణి(కారేపల్లి):**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద మహిళ కుటుంబానికి 2002 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన బత్తుల భాగ్యలక్ష్మి ఇటీవల కూలీ పనులకు వెళ్తూ కొత్తలింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. భాగ్యలక్ష్మి మృతితో ఆమె కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో పడింది. ఆమెకు వరుణ్, కీర్తన అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న 2002 బ్యాచ్ పదో తరగతి మిత్ర బృందం ముందుకు వచ్చి ఆదివారం రూ.16 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇద్దరు పిల్లలు పదో తరగతి పూర్తి చేసే వరకు వారికి అవసరమైన పుస్తకాల ఖర్చును తామే భరిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు.



## భారీ క్రేన్ బోల్తా.. డ్రైవర్ మృతి

**టీ మీడియా,మే17,సింగరేణి(కారేపల్లి):**

భారీ క్రేన్ వాహనం బోల్తా పడటంతో డ్రైవర్ మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గాంధీనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం తడికలపూడి గ్రామం నుండి ఖమ్మంకు క్రేన్ వాహనం తరలివెళ్తుండగా గాంధీనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఒక్కసారిగా టైర్ పేలిపోయింది. దీంతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ రాజేష్(40) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే వాహనం యజమాని సిహెచ్. రామకృష్ణకు సమాచారం అందించారు. నెల రోజుల క్రితమే కొత్తగూడెంకు చెందిన రాజేష్‌ను క్రేన్ డ్రైవర్‌గా నియమించినట్లు యజమాని తెలిపారు. సమాచారం అందుకున్న కారేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఉప్పల్ చౌరస్తా మూసివేత

• ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నిర్మాణ పనుల్లో భాగంగా

**టీ మీడియా, మే 18, హైదరాబాద్ బ్యూరో:** అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ చౌరస్తాను ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. ఉప్పల్ విద్యుత్ జంక్షన్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నిర్మాణ పనుల్లో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం నుంచి ఉప్పల్ రింగ్ రోడ్ మీదుగా వరంగల్ వైపు వెళ్లే అన్ని రకాల వాహనాలను దారి మళ్లిస్తున్నా మని సూచించారు. జీహెచ్ఎంసీ కార్యాలయం పక్కనున్న వరంగల్ బస్టాప్‌ను ఇప్పటికే ఉప్పల్ నల్ల చెరువు కట్ట వద్దకు మార్చిన విషయం విదితమే.



**ప్రత్యామ్నాయ మార్గాలు ఇలా**

హబ్సిగూడ నుంచి వరంగల్ వైపు వెళ్లే భారీ వాహనాలు హబ్సిగూడ చౌరస్తా నుంచి నాచారం, మల్లాపూర్, ఐవోసీ, చెంగిచర్ల మీదుగా వరంగల్ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. చిన్న వాహనాలు ఉప్పల్ ఇందిరాగాంధీ పార్కునుంచి లిటిల్ ఫ్లవర్ వెనక దారి నుంచి వరంగల్ రహదారికి చేరుకోవచ్చు. వరంగల్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే వాహనాలు ఉప్పల్ ఏషియన్ సినీ థియేటర్ ఎదుటి హెచ్ఎండీఏ రోడ్డు ద్వారా నాగోల్ రోడ్డుకు కలుపుతారు. ద్విచక్ర వాహనదారులు నాగోల్ మెట్రో పిల్లర్లు 812, 813 నుంచి ఉప్పల్, సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

**అలాగే భారీ వాహనాలు**

అలాగే, భారీ వాహనాలు నాగోల్ బ్రిడ్జి కింద నుంచి యూ టర్న్ చేసుకుని తిరిగి ఉప్పల్ వైపు రావాలి. వరంగల్ వైపు వెళ్లేవారు హెచ్ఎండీఏ లే అవుట్ నుంచి వరంగల్ హైవేకు చేరుకోవాలి. హైదరాబాద్‌కు వచ్చే వరంగల్ బస్సులు, లారీలు, భారీ వాహనాలన్నీ ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్ మీదుగా నగరానికి చేరుకోవాల్సి ఉంటుంది.

# ప్రజా చైతన్యానికి పాటలే ఆయుధం

• ప్రారంభమైన ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి పాటల శిక్షణ శిబిరాలు

**టీ మీడియా,మే17,సింగరేణి(కారేపల్లి):** ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా స్థాయి పాటల శిక్షణ శిబిరాలు ఆదివారం సింగరేణి మండలం పాటిమీదగుంపు గ్రామంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజల సమస్యలను కళారూపాల ద్వారా ప్రతిబింబిస్తూ సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. శిబిరం ప్రారంభ సూచికగా ప్రజానాట్యమండలి పతాకాన్ని ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు సుబ్రమణ్య కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తూ ఆటపాటల ద్వారా ప్రజా చైతన్యాన్ని విస్తరిస్తోందన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచేందుకు కళాకారులు మరింత పదును పెట్టుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు, పాటల పెద్దన్న ఏ. జగన్ గాయని గాయకులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ప్రజా గాయకుడి బాధ్యతలు, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించే విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మంది గాయని గాయకులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్, జిల్లా ఉపాధ్యక్షులు కే. నరేంద్ర, నందిగామ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, ఏఐసీసీ సంఘం డివిజన్ నాయకురాలు ఉమా, మాజీ సర్పంచ్ రాంబాయమ్మ, ధనమ్మ, జిల్లా నాయకులు కరకపల్లి రాయమల్లు ,వీరబాబు, రైతు సంఘం నాయకులు వజ్జ రామారావు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు శోభన్ బాబు, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేరళ కొత్త మంత్రివర్గం ఖరారు

• ప్రమాణ స్వీకారానికి ముందే ప్రకటించిన సతీశన్

**టి మీడియా ,మే 17, ఢిల్లీ బ్యూరో :** కేరళలో సోమవారం వీడీ సతీశన్ సారథ్యంలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్– యూడీఎఫ్? ప్రభుత్వం కొలువుదీరేందుకు రంగంసిద్ధమైంది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో వీడీ సతీశన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ నుంచి 12 మంది, ఐయూఎంఎల్ నుంచి ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అయితే, భాగస్వామ్యపక్షాలతో ఇవాళ జరిగిన చర్చల్లో కేబినెట్ కూర్పుపై స్పష్టత వచ్చినట్లు కానున్న ముఖ్యమంత్రి సతీశన్ తెలిపారు. పార్టీ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితలా, మురళీధరన్, సన్నీ జోసెఫ్‌లు కేబినెట్‌లో చేరనున్నట్లు చెప్పారు. యూడీఎఫ్?లో కీలక భాగస్వామి అయిన ఐయూఎంఎల్?కు 5 పోర్టుపోలియోలు దక్కాయి. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు సాదిక్ అలీ, వీడీ సతీశన్ కేబినెట్‌లో చేరనున్న ఐదుగురి పేర్లను ప్రకటించారు. సీనియర్ శాసనసభ్యుడు తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా, షానిమోల్ ఉస్మాన్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించాలని కూడా యూడీఎఫ్ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ సహా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు హాజరుకానున్నారు. వీరితో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ హాజరయ్యే అవకాశం ఉంది.




# వెండి కడ్డీల దిగుమతి పాలసీని కఠినతరం

• దిగుమతిపై ఆంక్షలు విధింపు

**టి మీడియా ,మే 17, ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశీ మారక నిల్వలు అనవసరంగా హరించుకుపోకుండా నిరోధించడానికి విలువైన లోహాల దిగుమతులపై ఆంక్షలను కఠినతరం చేసింది. ఇందులో భాగంగా వెండి కడ్డీల దిగుమతులను నియంత్రిస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్?టీ) ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్?లో పేర్కొంది. ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యేక అనుమతులు లేకుండా సులభంగా దిగుమతి చేసుకోవడానికి వీలుండేది. అయితే తాజా ఉత్తర్వుల జారీతో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన సిల్వర్ బార్లను ప్రభుత్వం ఇప్పుడు నియంత్రిత కేటగిరీలోకి తీసుకొచ్చినట్లు అయ్యింది. వెండి మాత్రమే కాకుండా వాణిజ్యపరంగా దిగుమతి అయ్యే ఇతర నిర్దేశిత రకాల సిల్వర్ బార్లను కూడా ప్రభుత్వం నియంత్రిత జాబితాలో చేర్చింది. ఈ నిర్ణయాన్ని విదేశీ వాణిజ్య (అభివృద్ధి, నియంత్రణ) చట్టం–1992, విదేశీ వాణిజ్య విధానం–2023 నిబంధనల ప్రకారం తీసుకున్నట్లు డీజీఎఫ్‌టీ తెలిపింది.



### ఈ యూనిట్లకు మినహాయింపు

ఈ కొత్త నిబంధనల వల్ల ఇకపై దేశంలోని ఏ వ్యాపారి లేదా సంస్థ అయినా 99.9శాతం స్వచ్ఛత గల వెండిని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటే ముందస్తుగా అనుమతి పత్రాన్ని కచ్చితంగా పొందవలసి ఉంటుంది. తద్వారా దేశంలోకి ఎంత పరిమాణంలో వెండి వస్తోంది? ఎవరు దిగుమతి చేసుకుంటున్నారు? అనే అంశాలపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ, పర్యవేక్షణ లభించనుంది. అయితే 100 శాతం ఎగుమతుల ఆధారిత యూనిట్లు (ఈఓయూలు), ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) యూనిట్లకు ఈ ఆంక్షలు వర్తించవని కేంద్రం స్పష్టం చేసింది. యితే వారు దిగుమతి చేసుకున్న వెండిని దేశీయ మార్కెట్లో విక్రయించకూడదని షరతు విధించింది.

### భారీగా పెరిగిన వెండి దిగుమతులు

వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, ఏప్రిల్‌లో వెండి దిగుమతులు రెండింతలకు పైగా పెరిగి 411 మిలియన్ డాలర్లకు చేరాయి. 2025–26 ఆర్థిక సంవత్సరంలో వెండి దిగుమతులు దాదాపు 150 శాతం పెరిగి 12 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతర్జాతీయ ధరల పెరుగుదల దీనికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. పరిమాణ పరంగా చూస్తే గత ఆర్థిక సంవత్సరంలో వెండి దిగుమతులు 42 శాతం పెరిగి 7,334.96 టన్నులకు చేరాయి. ప్రస్తుతం వెండి ధర కిలోకు సుమారు రూ.2.53 లక్షలుగా ఉంది. విద్యుత్ స్విచ్‌లు, సౌర ప్యానెల్లు, రసాయన పరిశ్రమ, వైద్య పరికరాలు వంటి అనేక రంగాల్లో వెండి కీలక ముడి పదార్థంగా ఉపయోగించబడుతోంది.

### ఇప్పటికే పెరిగిన దిగుమతి సుంకాలు

కేంద్ర ప్రభుత్వం మే 13న బంగారం, వెండి వంటి విలువైన లోహాలపై దిగుమతి సుంకాన్ని 6 శాతం నుంచి 15 శాతానికి పెంచింది. 3 శాతం ఐజీఎస్టీ కలిపి చూస్తే ప్రభావవంతమైన సుంకం 18 శాతానికి పైగా ఉంటుంది. అవసరం లేని దిగుమతులను తగ్గించి విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

### విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి

పశ్చిమాసియా యుద్ధం ప్రారంభానికి ముందు ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో భారత్ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 728.49 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.


# ఒకే టికెట్‌పై మూడు రోజులు తిరుమల శ్రీవారి దర్శనం

• ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో టికెట్లు

**టి మీడియా ,మే 17, హైదరాబాద్ బ్యూరో :** కలియుగ దైవం శ్రీ తిరుమల వేంకటేశ్వర స్వామి మూలమూర్తిని ఒకే టికెట్‌పై మూడు రోజులు దర్శించుకునే అవకాశం భక్తులకు స్వామివారి పవిత్రోత్సవాల్లో లభిస్తుంది. శ్రీవారి ఆలయంలో ఈ ఏడాది ఆగస్టు 23 నుంచి 25వ తేదీ వరకు పవిత్రోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఆగస్టు 22న అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) వెల్లడించింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో భక్తులు, సిబ్బంది వల్ల తెలియక కొన్ని పొరపాట్లు, దోషాలు దొర్లుతాయి.

**21న టీటీడీ టికెట్లు జారీ**

వాటి వల్ల ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా ఆగమ శాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఈ సేవలో పాల్గొనాలనే కోరిక ఉన్న భక్తులకు ఈ నెల 21న టీటీడీ ప్రత్యేకంగా టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఈ టికెట్‌ను ఇద్దరికీ కలిపి రూ.5,000 చెల్లించి బుక్? చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు స్నపన తిరుమంజనంలో, చివరి రోజు పూర్ణాహుతిలో పాల్గొనే అవకాశం ఉంటుంది. పవిత్రోత్సవాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో ఉదయం 7 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్–1 వద్దకు చేరుకుని ఏదైనా ఫొటో గుర్తింపు కార్డును చూపితే లోనికి వెళ్లేందుకు అనుమతి ఇస్తారు. శ్రీవారి దర్శనానికి వచ్చే వేలాది భక్తులకు విస్తృతంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు టీటీడీ వివరించింది. వసతి, విశ్రాంతి, లాకర్, స్నానం, అన్నప్రసాదం తదితర సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపింది. భక్తుల ఆచారాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల, తిరుపతిలో అనేక వసతి గదులు, యాత్రికుల కాంప్లెక్స్?లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.



**ఆధార్, ఫోన్ నంబర్లతో నమోదు**

తిరుమలలో వసతి గదులు పొందాలనుకునే భక్తులు సీఆర్వో(సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం) జనరల్ కౌంటర్‌లో ఆధార్, ఫోన్ నంబరు తదితర వివరాలు నమోదు చేసుకోవాలని టీటీడీ సూచించింది. అనంతరం కేటాయించిన గది నంబరు, ఆ ప్రాంత వివరాలు మెసేజ్? ద్వారా భక్తులకు సమాచారం వస్తుందని తెలిపింది. భక్తులు సంబంధిత డిప్యూటీ ఎంక్వైరీ కార్యాలయంలో యూపీఐ, కార్డు ద్వారా చెల్లింపు చేసి గదిని పొందవచ్చని పేర్కొంది. తిరుమలలో స్థలాభావం కారణంగా 7800 వసతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని వాటిలో కుటుంబాలతో వచ్చిన భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపింది. ఒంటరి, అవివాహిత స్త్రీ, పురుష జంటలకు గదులను కేటాయించబోమని స్పష్టం చేసింది. వసతి గదులు లభించని భక్తుల కోసం తిరుమలలో ఐదు యాత్రికుల వసతి కాంప్లెక్స్?లు ఉన్నాయని ఈ కేంద్రాల్లో భక్తులు ఆధార్ కార్డు, ఫోన్ నంబరు నమోదు చేసి ఉచిత లాకర్లు, ఇతర సౌకర్యాలను పొందవచ్చని టీటీడీ తెలిపింది.

**పీఏసీ-1 :** సీఆర్వో కార్యాలయం సమీపంలోని గోవర్ధన సత్రం ఎదురుగా ఉన్న ఈ కాంప్లెక్స్?లో 4 హాళ్లు, 1,256 లాకర్లు ఉన్నాయి. ప్రస్తుతం పునరుద్ధరణ పనుల కారణంగా 870 లాకర్లు మాత్రమే ఇస్తున్నారు. అన్నప్రసాద సౌకర్యం కూడా ఉంటుంది.

**పీఏసీ-2 (మాధవ నిలయం) :** బాలాజీ(తిరుమల) బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో 12 హాళ్లు, పెద్ద ఎత్తున 3,300 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించేందుకు విస్తృత సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రం, విశ్రాంతి తీసుకునేందుకు సదుపాయాలు ఉన్నాయి.

పీఏసీ-3 : జీఎన్సీ టోల్ గేట్ నుంచి రాంభగీచా బస్టాండ్‌కు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డులో ఉన్న ఈ భవనంలో 9 హాళ్లు, 1,420 లాకర్లు అందుబాటులో ఉన్నాయి. భక్తులు తలనీలాలు సమర్పించే సదుపాయం, విశ్రాంతి సౌకర్యం కూడా ఉంది.

**పద్మనాభ నిలయం**

బాలాజీ బస్టాండ్ లోపల ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో 3 హాళ్లు, 960 లాకర్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ విశ్రాంతి, లాకర్, స్నానం చేసేందుకు సదుపాయాలు ఉన్నాయి.

**పీఏసీ-5 (వేంకటాద్రి నిలయం)**

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ మోడ్రన్? కాంప్లెక్స్? 2025 సెప్టెంబర్ 25న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబుతో కలసి ప్రారంభించారు. సీఆర్వో ఆఫీస్? వెనుక భాగంలో ఉన్న ఈ భవనంలో 16 హాళ్లు, 2,400 లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాల సమర్పణ, ప్రథమ చికిత్స, విశ్రాంతి తీసుకునే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

• ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు

**టి మీడియా ,మే 17, తిరువనంతపురం :** తిరువనంతపురం నుంచి హజ్రత్ నిజాముద్దీన్ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మధ్యప్రదేశ్‌లోని లూని రిచ్చా, విక్రమ్‌గఢ్ ఆలోట్ రైల్వే స్టేషన్ల మధ్య వెళ్తుండగా ఆదివారం తెల్లవారుజామున ఆ ప్రమాదం జరిగింది. రైలు బీ–1 ఏసీ కోచ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే రైల్వే సిబ్బంది అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అందరికీ ఊరటనిచ్చింది.



**అసలేం జరిగిందంటే?**

రైల్వే అధికారుల వివరాల ప్రకారం, ట్రైన్ నెంబర్ 12431 తిరువనంతపురం–హజ్రత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం మధ్యప్రదేశ్‌లోని రత్లాం జిల్లాలో ప్రయాణిస్తోంది. కోటా రైల్వే డివిజన్ పరిధిలోని లూనీరిచా, విక్రమ్‌గఢ్ ఆలాట్ స్టేషన్ల మధ్య ఉదయం సుమారు 5.15 నుంచి 5.30 గంటల సమయంలో బీ–1 కోచ్ వద్ద పొగలు, మంటలు కనిపించాయి. మొదట గార్డ్ దీనిని గుర్తించి వెంటనే లోకో పైలట్‌కు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన లోకో పైలట్ అత్యవసర బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు.

**15 నిమిషాల్లో అంతా కిందకి!**

రైలు ఆగిన వెంటనే ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. మంటలు మరింత వ్యాపిస్తాయన్న భయంతో ప్రయాణికులు తమ సామన్లు తీసుకుని బయటకు పరుగులు తీశారు. అయితే రైల్వే సిబ్బంది, ఆర్పీఎఫ్ సిబ్బంది, ఇతర అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. బీ–1 కోచ్‌లో ఉన్న మొత్తం 68 మంది ప్రయాణికులను సుమారు 15 నిమిషాల్లో సురక్షితంగా బయటకు దించారు.

అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే కోటా రైల్వే డివిజన్ అధికారులు, ప్రమాద సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. కోటా నుంచి ప్రమాద సహాయక రైలు ను కూడా వెంటనే పంపించారు. కోటా డివిజన్‌కు చెందిన డీఆర్ఎం అనిల్ కలర్, సీనియర్ డీసీఎం సౌరభ్ జైన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు భారీ పోలీసు బలగాలు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.

**మంటలను అదుపులోకి తీసుకొచ్చిన సిబ్బంది**

మంటలు బీ–1 కోచ్‌తో పాటు ఎస్ఎల్ఆర్ బోగీ వరకు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదం మరిన్ని బోగీలకు వ్యాపించకుండా ఉండేందుకు వెంటనే ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ సప్లై నిలిపివేశారు. అనంతరం మంటలు చెలరేగిన బోగీని రైలు నుంచి వేరు చేశారు. అగ్నిమాపక సిబ్బంది గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటన కారణంగా దిల్లీ–ముంబయి ప్రధాన రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలు దాదాపు రెండు గంటలపాటు నిలిచిపోయాయి. భద్రతా తనిఖీలు, సహాయక చర్యల కారణంగా పలు రైళ్లు మధ్యలో నిలిపివేయాల్సి వచ్చింది.

**షార్ట్ సర్క్యూట్ వల్లనే జరిగిందా?**

ట్రైన్ నెంబర్ 12955ను మహిద్‌పూర్ రోడ్ స్టేషన్ వద్ద నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం ట్రాక్‌ను పరిశీలించి రాకపోకలను క్రమంగా పునరుద్ధరించారు. అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలు ఇంకా తెలియరాలేదని రైల్వే అధికారులు వెల్లడించారు. అయితే ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఎల్ఆర్ కోచ్‌లో ఉన్న ప్రయాణికుల సామాన్ల నష్టం వివరాలను కూడా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడం, ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తరలించడం పట్ల అధికారులు ఊరట వ్యక్తం చేశారు. గార్డ్ సమయానికి అప్రమత్తం చేయడం, లోకో పైలట్ వెంటనే స్పందించడం వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# సీఎం విజయ్‌ను కలిసిన కమల్ హాసన్

• తమిళనాడు సినీ అభివృద్ధి కోసం ఆరు డిమాండ్ల వినతి

**టి మీడియా ,మే 17, చెన్నై :** తమిళనాడు రాష్ట్రానికి సొంత ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించాలని విజయ్ ప్రభుత్వాన్ని కోరారు ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హాసన్. తమిళ ప్రేక్షకులకు తక్కువ ధరల్లో తమిళ సినిమాలు, డాక్యుమెంటరీలు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేయాలని కోరారు. శనివారం తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను కలిసిన కమల్ హాసన్, మొత్తం ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తమిళ సినిమా పరిశ్రమ విజయ్ నాయకత్వంపై గొప్ప ఆశలు పెట్టుకుందని కమల్ హాసన్ లేఖలో పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సినిమా కేవలం వినోదం మాత్రమే కాకుండా తమిళనాడులో సాంస్కృతిక గుర్తింపు కూడా అని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం నుంచి మరింత బలమైన మద్దతు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళ సినీ అభివృద్ధి కోసం అనేక విషయాలు పంచుకున్నారని చెప్పారు. తాను వ్యక్తిగతంగా విజయ్‌ను అభినందించినట్లు కమల్ హాసన్ తెలిపారు. సమావేశ సమయంలో ఆయన చూపిన ఆప్యాయత, వినయం తనను ప్రభావితం చేసిందని కూడా పేర్కొన్నారు.



**లేఖలో పేర్కొన్న అంశాలు**

తమిళ ప్రేక్షకులకు తక్కువ ధరల్లో లేదా సబ్సిడీ రేట్లతో తమిళ సినిమాలు, స్వతంత్ర చిత్రాలు, డాక్యుమెంటరీలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఓటీటీ వేదిక ఏర్పాటు చేయాలని కమల్ హాసన్ సూచించారు. దీని ద్వారా చిన్న సినిమాలకు కూడా సమాన అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ ఓటీటీ సంస్థల ఆధిపత్యం పెరుగుతోందని, దీని వల్ల చిన్న, మధ్యస్థాయి సినిమాలు ప్రేక్షకులకు చేరడం కష్టమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**వినోద పన్ను రద్దు- యాంటీ పైరసీ ప్రత్యేక బృందం**

తయారీ, పంపిణీ, థియేటర్ నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల వినోద పన్ను (4శాతం)ను రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది తమిళ చిత్ర పరిశ్రమకు పెద్ద ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. అలాగే పైరసీ కారణంగా వేలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల శ్రమ పెట్టుబడులు నష్టపోతున్నాయని కమల్ హాసన్ ఆందోళన వ్యక్తం చేశారు. దీని కోసం తమిళనాడు పోలీస్ సైబర్ క్రైమ్ విభాగంలో ప్రత్యేక యాంటీ పైరసీ టీమ్ ఏర్పాటు చేయాలని కోరారు. పైరసీ కంటెంట్‌ను తక్షణమే తొలగించే అధికారాలు ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.

**రోజుకు 5 షోలు అనుమతి- ఓటీటీలోకి 8 వారాల తర్వాతే**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని సినిమాలకు రోజుకు ఐదు షోలు ప్రదర్శించేందుకు అనుమతి ఇవ్వాలని కమల్ హాసన్ మరో డిమాండ్‌లో పేర్కొన్నారు. దీంతో థియేటర్ల ఆదాయం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా విడుదల తర్వాత కనీసం ఎనిమిది వారాల గ్యాప్ తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని నియమం పెట్టాలని ఆయన సూచించారు. దీంతో థియేటర్ల వ్యాపారం స్థిరంగా కొనసాగుతుందని చెప్పారు. తమిళనాడును దేశంలో ప్రధాన సినిమా ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాన్ని అమలు చేయాలని కమల్ హాసన్ ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు కమల్ హాసన్ ప్రతిపాదనలపై సీఎం ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# చీకటిల వారిని వెలుగులోకి తెద్దాం

**పలుస శంకర్ గౌడ్**

**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే అదివారం సాయంత్రం 6 గంటల కు జరిగింది. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాల్గొన్ని మాట్లాడారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తెద్దాం. ఎయిడ్స్ వారిని ధైర్యాన్ని కోల్పోనీయవద్దు. వారికి తోడుగా సమాజం నిలబడుద్దాంఅన్నారు. బాధను గుండెల్లో దాచుకోవద్దు. నమ్మకమైన వ్యక్తులతో, కౌన్సెలర్లతో మాట్లాడండి. మాట పంచుకుంటే భారం తగ్గుతుంది. మీకు నచ్చిన పని చేయండి, చిన్న చిన్న ఆనందాలను ఆస్వాదించండి. వైద్య శాస్త్రం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. ఆశను వదలకండి. ప్రతి ఒకరు కూడా ఎయిడ్స్ రోగులను బాధతో చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకు రావటం ప్రపంచ క్యాండిల్ లైట్ డే లక్ష్యం. కావున్న ఎయిడ్స్ రోగులను గౌరవిద్దాం. ఈ వ్యాధి తాకడం వల్ల, కలిసి తినడం వల్ల, దగ్గడం వల్ల రాదు. అపోహలు వీడండి. వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమతో, దయతో మెలగడం మనందరి బాధ్యత. అన్నారు. ఈ ప్రోగ్రామ్ లోప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు 43వ ప్రవతుల ర్యాలీ ప్రదర్శన ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డాక్టర్ వంశీకృష్ణ సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, సిఎస్ఓ రవి రవీందర్ రెడ్డి, డాక్టర్ బండారు శ్రీనివాస్, హోప్ ఎన్ జీవో శేఖర్, శివకుమార్, గుర్నాథ్ గౌడ్, శివాని, భాగ్య. పద్మ మరియు ట్రాన్స్ జెండర్స్ తేజస్విని, సంయుక్త, భాస్కర్ వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.




## పూరి జగన్నాథుడి వేదికగా భరత నాట్య ప్రదర్శన

**-మక్తల్ కళాకారుల కీర్తి**

**టీ మీడియా, మే 17, మక్తల్:** భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన "జై జగన్నాథ్ సంగీత నృత్య మహోత్సవం" ఒడిశాలో వైభవంగా జరిగింది. ఒడిశా రాష్ట్రం పూరి సంస్కృతి భవన్‌లో నిర్వహించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలో నారాయణపేట జిల్లా మక్తల్‌కు చెందిన ఆధ్య నృత్యాలయ భరతనాట్య అకాడమీ బృందం అలరించింది. గురువు హారతి గోపాలచార్య జోషి ఆధ్వర్యంలోని శిష్య బృందం జగన్నాథుడు, సుభద్ర, బలరాముడి అవతారాల్లో భరతనాట్యం, ఒడిశా నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంది. విశిష్ట ప్రదర్శనకు గాను నర్తకీమణులు జ్ఞాపిక అందుకున్నారు. ఈ నృత్య ప్రదర్శనతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కీర్తి తెచ్చినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలి.

**-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్..**

**టీ.మీడియా.,మే17,చింతూరు:** పోలవరం జిల్లాలోని పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు అర్థమయ్యే రీతిలో, ఒకటికి రెండుసార్లు, బోధించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం రాత్రి చింతూరు మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల నర్సింహా పురం లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలకు ఏ విధముగా ఆయా సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధించుచున్నది పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని ఈ సంవత్సరం పదవ తరగతి లో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలలో ఒక్కొక్క ప్రశ్నకు ఏవిధంగా జవాబులు వ్రాయాలో, పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ఈ సప్లమెంటరీ పరీక్ష కేంద్రంలో ఏ విధంగా ఉపాధ్యాయులు సబ్జెక్టులు వారిగా చదువు చెబుతున్నది లేనిది అదేవిధంగా అర్థమవుచున్నది లేనిది విద్యార్థులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



## సరుకులు కావాలని షాప్‌కు వచ్చాడు..

**-ఫోన్‌పేలో డబ్బులు కొట్టాడు..**

**టీ మీడియా, మే 17, భద్రాచలం:** నకిలీ ఫోన్‌పే మెసేజ్‌తో ఇద్దరు యువకులు ఓ కిరాణా షాపు యజమానికి మోసం చేసిన ఘటన భద్రాచలం పట్టణంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్లో ఉన్న కొణిజెర్ల రమేష్ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ లో నిత్యావసరాల కోసం ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వచ్చారు. ఇద్దరు యువకులు కలిసి సుమారు రూ.5వేల విలువైన సామాగ్రి కొన్నారు. అయితే ఫేక్ ఫోన్‌పే యాప్‌ను ఉపయోగించి రూ.5వేలు చెల్లించినట్టు నలికీ మెసేజ్‌ను చూపించారు. ఆ తర్వాత మెల్లగా అక్కిడి నుంచి జారుకున్నారు. అయితే ఎంతసేపటికి వారు పంపిన రూ.5వేల వ్యాపారి అకౌంట్లోకి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన సదురు షాపు యజమానికి వెంటనే అలర్ట్ అయ్యాడు. హుటాహుటీన సమీపంలోని భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తనకు జరిగిన మోసాన్ని పోలీసులకు వివరించాడు. ఇక బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి మోసగాళ్లను పట్టుకునేందుకు ముమ్మరంగా గాలిస్తున్నారు. సీసీ కెమెరాలో ఇద్దరు కేటుగాళ్లు బైక్ పై వచ్చినట్లు దృశ్యాలు రికార్డు అయ్యాయి. ఆ బైక్ రిజిస్టర్ నెంబర్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.



# పొలానికి వెళ్లిన తల్లీకూతుళ్లు..

## సడెన్‌గా వచ్చి కళ్లల్లో కారం చల్లి ఏం చేశారంటే..?



**టీ మీడియా, మే 17, నల్లగొండ:** నల్లగొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేటకు చెందిన సాయిలు, వెంకటమ్మ దంపతులకు ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కట్నం కానుకలు ఇచ్చి పిల్లలందరికీ పెళ్లిళ్లు చేశాడు. సాయిలు కొడుకు యాదయ్య, సుమలత దంపతులు తమకున్న 8 ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. యాదయ్య, సుమలత దంపతులకు కూతురు లావణ్య జన్మించింది. లావణ్య ఏడాది వయసున్నప్పుడు తండ్రి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త మృతితో కూతురు లావణ్యతో కలిసి సుమలత ఒంటరిగా ఉంటోంది. తండ్రి నుండి లావణ్యకు వచ్చిన 8 ఎకరాల భూమికి గార్డియన్‌గా తాత సాయిలు ఉన్నారు. ఇదే సమయంలో అనారోగ్యం పాలైన సాయిలు, వెంకటమ్మ వైద్యం కోసం 30 లక్షలు వెచ్చించామని, 8 ఎకరాల భూమి ఇవ్వాలంటూ ముగ్గురు కూతుళ్లు కోర్టులో కేసు వేశారు. కోర్టు తీర్పు ప్రకారం సుమలత.. ఆడపడుచులకు ఐదు లక్షల రూపాయలు చెల్లించి వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకుంది. అప్పటినుండి 8 ఎకరాల భూమి తమ చేతి నుండి జారిపోయిందని బంధువులు.. తల్లి కూతుళ్లు సుమలత, లావణ్యలపై కక్ష పెంచుకున్నారు. తల్లి కూతుర్లను అంతమొందిస్తే భూమి తమ పరమవుతుందని పథకం వేశారు. యధావిధిగా తమ పామాయిల్ తోటలో పని చేసేందుకు ఉదయం తల్లి కూతుళ్లు సుమలత, లావణ్యలు వచ్చారు. పథకం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు కళ్లల్లో కారం చల్లి తల్లి కూతుర్లను చున్నీలతో గొంతు నిలిమి అత్యంత దారుణంగా హత మార్చారు. ఈ దారుణ ఘటనతో ఇబ్రహీంపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం సాగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ డబుల్ మర్డర్ కు భూ తగాదాలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు.

# అడవుల జిల్లాలో పెను అగ్ని ప్రమాదం..

## మూడు ఎకరాల పంటతోపాటు ఫాంహౌస్ పూర్తిగా దగ్ధం!



**టీ మీడియా, మే 17, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లాలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మావల మండలం బట్టిసావర్గామ్ శివారులో అర్ధ రాత్రి జామతోటలో నిప్పు రవ్వలు అంటుకుని కన్నం సురేష్ అనే రైతుకు చెందిన మూడు ఎకరాల పొలం పూర్తిగా కాలిబూడిద అయింది. ఎండల కారణంగా ఫాంహౌస్ అంతా ఆకు రాలి పోయి ఉండటం.. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భారీగా అగ్నికిలలు ఎగిసిపడటంతో ఫాం హౌస్‌లోని జామ, మామిడి , శ్రీగంధం చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక శాఖ సిబ్బంది.. రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలు ఆర్పేందుకు సహాయక చర్యలు చేపట్టారు. అగ్నికి వాయువు తోడవడంతో భారీ ఈదురుగాలులతో ఫాంహౌస్‌లోని నివాస గృహం కూడా కాలిబూడిద అయింది. అప్పటికే భారీ నష్టం వాటిల్లింది. చివరికి మంటలను అదుపులోకి తెచ్చారు. అదే రాత్రి జిల్లాలోని నాలుగు చోట్ల భారీ అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నాయి. సిరికొండ మండలంలోని మూడు గ్రామాల్లో శనివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రాజంపేట గ్రామంలో నాగోరావు అనే రైతు పొలంలో 21 మామిడి మొక్కలు, తొడసం గంగారానికి చెందిన 20 పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. సొంపల్లిలో గుంటే సువర్ణా బాయి ఎకరా పొలంలో సాగు చేసిన జొన్న పంట దగ్ధమైంది. రాయిగూడలో సిడాం మదన్ చేనులోని కొట్టంతో పాటు వ్యవసాయ సామగ్రి కాలిపోయింది. అటు నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పంట పొలాల్లో రైతులు పెట్టిన మంటలు ఒక్కసారిగా వీచిన ఈదురు గాలుల కారణంగా పక్కనే ఉన్న ఇతర పొలాలకు వ్యాపించాయి. అక్కడ పొలాల్లో ఉన్న మొక్కజొన్న బెరడుకు మంటలు అంటుకోవడంతో క్షణాల వ్యవధిలో పశుగ్రాసం అగ్నికి ఆహుతైంది. బోథ్ మండలం కరత్వాడ శివారులోని బారె అనిల్ అనే రైతు పొలంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో మంటలు పొలమంతా వ్యాపించాయి. నాలుగెకరాల్లో సాగు చేసిన జొన్న పంట వ్యర్థాలు కాలిపోయాయి. చుట్టు పక్కల పంటపొలాలకు మంటలు వ్యాపించకుండా రైతులు ఆర్పివేశారు. నెల రోజుల వ్యవధిలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 26 అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోగా.. జొన్న , మొక్క జొన్న, కుప్పలుగా పోసిన వందల ఎకరాల ధాన్యం అగ్నికి ఆహుతైంది. మరో వారం రోజులు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతవరణ శాఖ , జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

- చిన్నా రెడ్డిని సన్మానించిన నూతన కార్య నిర్వహణాధికారులు



**టీ మీడియా, మే 18, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నూతనంగా 190 కార్యనిర్వహణాధికారి పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా కేబినెట్ లో ఫైల్ ఆమోదం తెలిపే విషయంలో పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకొని ఫైలు మంత్రి వర్గ ఆమోదం పొందే విధంగా కృషి చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డినీ కార్య నిర్వహణాధికారులు ఆదివారం చిన్నారెడ్డి వారి నివాసంలో చిన్నారెడ్డికి పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ప్రాచీన ఆలయాలకు తగిన నిర్వహణ అధికారులు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో నూతన 190 పోస్టుల మంజూరీతో పరిపాలన గాడిలో పడే అవకాశం కలదు.అలాగే వేల కోట్ల ఆస్తులు కాపాడే అవకాశం కలదని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యనిర్వహణాధికారులు బాధ్యతగా విధులు నిర్వహించి దేవాదాయ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు జనుంపల్లి జయపాల్ రెడ్డి , ప్రసాద్,శ్రీనివాస్ గౌడ్, యుగంధర్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, ఎత్తం చరణ్ రాజ్, ఎంట్ల రవి, సోషల్ మీడియా రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో కీచకపర్వం..

- -వైద్య విద్యార్థినిపై నర్సింగ్ ఆఫీసర్ అరాచకం!




**టీ మీడియా, మే 17, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ వైద్య విజ్ఞాన సంస్థ లో దారుణం వెలుగుచూసింది. విధుల్లో ఉన్న ఒక వైద్య విద్యార్థినిపై ఓ నర్సింగ్ ఆఫీసర్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా బయటకు వచ్చింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు అధికారికి అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఓ కీచకుడి బాగోతం బట్టబయలైంది. మహిళా వైద్య విద్యార్థులకు రక్షణగా ఉండాల్సిన ఓ నర్సింగ్ ఆఫీసర్ కామంతో కల్లు మూసుకుపోయి దారుణానికి ఒడిగట్టాడు. ఓ అర్ధరాత్రి రిమ్స్ ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్ లో విధులు ముగించుకుని హాస్టల్ కు వెళ్లేందుకు సిద్ధమైన ఓ వైద్య విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆపరేషన్ థియేటర్ డోర్లు మూసివేసి ఆ జూనియర్ డాక్టర్ పై దారుణానికి యత్నించాడు. వెంటనే అలర్ట్ అయిన వైద్య విద్యార్థిని పెద్ద పెద్ద కేకలు వేస్తూ ఆ కామాంధుడి చెర నుండి బయటపడి ఆస్పత్రి బయటకు పరుగులు తీసింది. ఈ షాకింగ్ ఘటనతో ఆదిలాబాద్ రిమ్స్ వైద్య విద్యార్థి లోకం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటన వారం రోజుల క్రితం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది. మే నెల 8వ తేదీన అర్ధరాత్రి ఓ వైద్య విద్యార్థిని రిమ్స్ ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్ లో విధులు ముగించుకుని హాస్టల్ కు వెళ్లేందుకు సిద్ధమైంది. ఇదే సమయంలో ఆ ఆపరేషన్ థియేటర్ రూంలో మేల్ స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న కోటేవార్ సాయిరాం అనే నర్సింగ్ ఆఫీసర్ అసభ్యంగా ప్రవర్తించాడు. భోజనం చేస్తారంటూ మాటలు కలిపి తాకరాని చోట తాకేందుకు యత్నించాడు. ఈ హఠాత్తు పరిణామంతో షాక్ కు గురైన వైద్య విద్యార్థిని పెద్ద పెద్ద గా కేకలు వేస్తూ బయటకు పరుగెత్తింది. ఆపరేషన్ థియేటర్ డోర్ పెట్టి ఆ వైద్య విద్యార్థిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు ఆ నర్సింగ్ ఆఫీసర్. ధైర్యంగా ఆ కామాంధుడిని తోసుకుంటూ ఆస్పత్రి జనరల్ వార్డ్ లోకి పరుగులు తీసింది ఆ వైద్య విద్యార్థిని. ఈ విషయం తెలుసుకున్న తోటి జూడాలు ఆ నర్సింగ్ ఆఫీసర్ పట్టుకునే ప్రయత్నం చేయగా ఆస్పత్రి నుండి పరారయ్యాడు. ఈ విషయాన్ని మరుసటి రోజు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జూడాల దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే అలర్ట్ అయిన డైరెక్టర్ ఏడుగురు సభ్యులతో విచారణ కమిటీని వేశారు. ప్రాథమిక విచారణలో ఘటన నిజమేనని తేలడంతో, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, క్షేత్రస్థాయిలో లోతైన విచారణ జరపాలని మహిళా శిశు సంక్షేమ శాఖను ఆదేశించారు. మరో వైపు ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తగా వ్యవహరించారు. ఈ సంఘటనను కలెక్టర్ రాజర్షి షా దృష్టికి తీసుకెళ్లడంతో క్షేత్రస్థాయిలో లోతైన విచారణ చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ఈనెల 10వ తేదీన విచారణ చేపట్టిన డీడబ్ల్యూఓ అధికారిని నర్సింగ్ ఆఫీసర్ వైద్య విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పట్టుగా తేల్చారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టి నిందితుడు సాయిరాంను ఈ నెల 13వ తేదీన అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అయితే విషయం కాస్త బయటకు పొక్కడంతో రిమ్స్ లో కీచక పర్వం వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. అటు వైద్య విద్యార్థినుల్లో వారి కుటుంబ సభ్యుల్లో ఆందోళనకు కారణమైంది. జూడాలకే రక్షణ లేకుంటే ఇక మా పరిస్థితి ఏంటని రిమ్స్ లోని కింది స్థాయి సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ భద్రత చర్య లు తీసుకోవాలని జూనియ ర్ వైద్యుల సంఘం నాయకులు, వైద్య విద్యార్థినులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని.. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతామని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. గతంలో వైద్య విద్యార్థుల రీల్స్ వ్యవహారం సంచలనం సృష్టించగా.. తాజాగా వైద్య విద్యార్థినిపై లైంగిక వేదింపుల ఘటనతో రిమ్స్ లో అసలు ఏం జరుగుతుంది అన్న చర్చ తెర పైకి వచ్చింది. అయితే ఈ ఘటన సున్నితమైనది కావడంతోనే జిల్లా యంత్రాంగం చాలా జాగ్రత్తగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. నిందితుడి వివరాలు సైతం గోప్యంగా ఉంచింది. నిందితుడిపై బీఎన్ఎస్ 75, 78, 127(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు ఆదిలాబాద్ టూటౌన్ పోలీసులు. ఇలాంటి ఘటనలు రిమ్స్ లో మరోసారి చోటు చేసుకోకుండా రక్షణ చర్యలు చేపడుతామని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

## హెచ్ఐవీ బాధితులకు నివాళిగా

# ఇంటర్నేషనల్ క్యాండిల్స్ డే

- కారేపల్లిలో ఘనంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం



**టీ మీడియా,మే17,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో ఖమ్మం వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటర్నేషనల్ క్యాండిల్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ హెచ్ఐవీ బారినపడి మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో కూడా ఈ ఇంటర్నేషనల్ క్యాండిల్స్ డే నిర్వహిస్తారని తెలిపారు.హెచ్ఐవీ వ్యాప్తి చెందే మార్గాలు, దాని నివారణ చర్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని పేర్కొన్నారు.ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ ఆదర్ల శంకర్, జెర్రిపోతుల సాయమ్మ, పెద్దమ్మ సత్యనారాయణ, పెద్దమ్మ వెంకటనారాయణ, పెద్దమ్మ సరిత, గంగరబోయి వెంకటమ్మ, లక్ష్మీనారాయణ, పెద్దమ్మ ఉమా, స్పందన, వెంకటేష్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది మృతి



**టీ మీడియా,మే17 జడ్చర్ల :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో యువతి గొంతు కోసి దారుణంగా హత్యచేసిన ప్రేమోన్మాది మృతిచెందాడు. స్థానికుల దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ప్రాణాలు విడిచాడు.స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో నివాసముంటున్న వైష్ణవి (24) అనే యువతి జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని ఎస్వీకేఎం పాఠశాలలో ఏడాదికాలంగా రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నది. రోజువారీగా శనివారం సాయంత్రం పాఠశాల డ్యూటీ ముగించుకొని ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు అప్పటికే వైష్ణవి ఇంటికి సమీపంలో కాపుకాసి ఒంటరిగా వెళ్తున్న వైష్ణవిని అడ్డగించి కత్తితో గొంతు కోశాడు. గొంతు, కడుపు భాగాల్లో విచక్షణా రహితంగా పొడవడంతో తీవ్ర రక్తస్రావమై వైష్ణవి అక్కడిక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు గుర్తించి యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. స్థానికుల దాడిలో సదరు యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు.

# రూ.2.5లక్షలిస్తే కిడ్నీలు.. లక్షన్నర వసూలు..

- -నిమ్స్ దవాఖాన వార్డ్ బాయ్ మోసం




**టీ మీడియా,మే17 , ఖైరతాబాద్ :** నిమ్స్ దవాఖానలో కిడ్నీ బ్రోకర్ అవతారమెత్తిన ఓ వార్డు బాయ్ ఉదంతం వెలుగుచూసింది. కిడ్నీలు ఇప్పిస్తానంటూ ఇద్దరు డయాలిసిస్ రోగులకు ఆశచూపగా, వారిలో ఒకరు రూ.1.50 లక్షల నగదు ఇచ్చారు. ఎన్నిరోజులు గడిచినా దాట వేస్తుండటంతో బాధితుడు దవాఖాన ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో గుట్టు రట్టయ్యింది.వరంగల్ జిల్లాకు చెందిన మహ్మద్ సాబీర్ (43)కు రెండు మూత్రపిండాలు చెడిపోవడంతో 2023 నుంచి డయాలసిస్ చేయించుకుంటున్నాడు. అదే ఏడాది నవంబర్‌లో వీరస్వామి అనే వ్యక్తి ద్వారా వార్డుబాయ్ నాగరాజు పరిచయమయ్యాడు. తాను నిమ్స్ రేడియాలజీ విభాగంలో ఉద్యోగినని, నెలరోజుల్లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు ఏర్పాటు చేయిస్తానని నమ్మబలికాడు. మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స కోసం రూ.2.50 లక్షలు ఖర్చవుతుందని నమ్మించడంతో బాధితుడు వివిధ రూపాల్లో రూ.1.50 లక్షలు చెల్లించాడు.ఈ విషయాన్ని అతని సోదరుడు అమ్జద్ దృష్టికి తీసుకురాగా, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు జీవన్‌దాన్ ద్వారానే సాధ్యమవుతుందని, ఎలాంటి రుసుము వసూలు చేయరని చెప్పడంతో ఈ విషయాన్ని వైద్యుడి దృష్టికి తీసుకెళ్లి నిర్ధారించుకోవడంతో నాగరాజు చేసిన మోసాన్ని గ్రహించాడు. తక్షణమే యాజమాన్యానికి జరిగిన మోసాన్ని లేఖ రూపంలో వివరించాడు. దీంతో యాజమాన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతోపాటు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడు నాగరాజును అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది.

### మూడేండ్లుగా దందా?

వార్డు బాయ్ నాగరాజు కేవలం సాబీర్‌నే కాకుండా మరోవ్యక్తితో సైతం కిడ్నీ విషయమై బేరసారాలాడినట్టు తెలిసింది. అందుకు సంబంధించిన వీడియో ఒకటి బయటకొచ్చింది. అందులో 'మీ ఇద్దరికీ కిడ్నీలు ఇప్పించే బాధ్యత నాదే.. నా పేరు నాగరాజు రేడియాలజీ విభాగం ఉద్యోగిని' అని చెబుతున్న వీడియోను బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి అతని మోసాన్ని బట్టబయలు చేశారు. కిడ్నీల బేరసారాల ఘటనలో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మూడేండ్లుగా ఈ వ్యవహారం నడుస్తున్నా ఇప్పటివరకు పై అధికారుల దృష్టికి వెళ్లకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కిడ్నీలు ఇప్పిస్తామంటే ఎవరినీ నమ్మవద్దని, ఏ ఒక్కరికీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు సూచించారు. డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు జీవన్‌దాన్ ద్వారా మాత్రమే ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోకి ఆలస్యంగా

- నైరుతి రుతుపవనాలు



**టి మీడియా ,మే 17, హైదరాబాద్ బ్యూరో :** ఈసారి తెలంగాణ లోకి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతుపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 26న కేరళ ను తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు, బంగాళాఖాతం , అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.తెలంగాణ సమాచారంఇదిలావుంటే రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.



# రెచ్చిపోతున్న గంజాయి ముఠా..

- అర్ధరాత్రి విచ్చలవిడిగా దాడులు!

**టీ మీడియా, మే 17, మంచిర్యాల :** మంచిర్యాల జిల్లాలో గంజాయి మత్తులో యువకులు రెచ్చిపోతున్నారు. అర్ధరాత్రి అత్యవసరంగా బయటకి వస్తున్న వారే టార్గెట్‌గా దాడులకు పాల్పడుతున్నారు. ముందుగా గొడవలు పెట్టుకుని కత్తులు, రాడ్లతో దాడులకు పాల్పడుతూ విధ్వంసం సృష్టిస్తున్నారు. అర్ధరాత్రి రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ.. అత్యవసరంగా రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులే టార్గెట్ గా రెచ్చిపోతున్నారు. ముందుగా బెదిరించడం, వినక పోతే దాడులకు పాల్పడటం పరిపాటిగా మారుతోంది. తాజాగా గంజాయి మత్తులో ఓ మూక సృష్టించిన విధ్వంసం సంచలనంగా మారింది. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన చెందిన కొంతమంది యువకులు గంజాయి మత్తులో దాడికి పాల్పడ్డారు. మందమర్రి టోల్ ప్లాజా వద్ద ఓ హోటల్ కు బిర్యానీ తినేందుకు కాసిపేట మండలం ధర్మారావుపేటకు చెందిన ఆరుగురు యువకులు వచ్చారు. అక్కడే హోటల్ లో యువకులతో గొడవ జరిగింది. అప్పటికే గంజాయి మత్తులో ఉన్న మందమర్రి యువకులు వీరిపై దాడికి యత్నించారు. భయాందోళనలకు గురైన యువకులు ఆటోలో సోమగూడెంలోని బంధువుల ఇంటికి చేరుకున్నారు. వీరిని వెంబడిస్తూ గంజాయి సేవించిన 8 మందికి పైగా యువకులు ఇంట్లోకి చొరబడి ఇనుప రాడ్లు, గొడ్డలితో ఆ ఆరుగురు యువకులపై తీవ్రంగా దాడి చేశారు. అప్పటికే బాదిత యువకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల రాకను గమనించి గంజాయి మత్తులో ఉన్న ముఠా పరారైంది. వెంబడించిన పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన యువకులకు గంజాయి నిర్ధారణ పరీక్ష చేయగా ఇద్దరు గంజాయి సేవించినట్లుగా పరీక్షల్లో తేలింది. గంజాయి సేవించిన యువకులపై కేసు నమోదు చేసి స్టేషన్ కు తరలించారు. గాయాలపాలైన బాదిత యువకులను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. ఇటీవల బెల్లంపల్లి మండలం చొప్పరిపల్లికి చెందిన ఓ యువకుడిపై సైతం ఇంటికి వచ్చి మరీ మందమర్రికి చెందిన యువకులు గంజాయి మత్తులో దాడి చేశారు. సింగరేణిలో గంజాయి మత్తులో తూగుతున్న ముఠాల సంఖ్య పెరగడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. పోలీసులు కఠిన చర్యలు చేపట్టకపోతే అమాయకుల ప్రాణాలు పోయే ప్రమాదం లేకపోలేదంటున్నారు మంచిర్యాల జిల్లా వాసులు.

# హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవిపై అనుచిత ఆరోపణలు..

- -చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు



**టి మీడియా ,మే 17, హైదరాబాద్ బ్యూరో:** బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ టీ.మాధవీదేవిపై సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తన కొడుకును కాపాడుకునేందుకు ఆమెను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రలోభ పెడుతున్నారనే ఆరోపణలను కొట్టిపారేసింది. ఆ వార్తలు పూర్తిగా కల్పితమని.. అసత్య ప్రచారమని మండిపడింది. దీనిపై హైకోర్టు రిజిస్ట్రార్ (బి.ఎస్. చిరంజీవి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే జడ్జి మాధవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్టు ఇస్తారని సోషల్‌మీడియాతో పాటు మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగిందని ఫిర్యాదు లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పలు సోషల్‌మీడియా పోస్టులను ఆధారంగా చూపిస్తూ ఆయన లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఐటీ యాక్ట్, బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మే 15వ తేదీన హైకోర్టు రిజిస్ట్రార్ రాసిన లేఖ ఇప్పుడు రాజకీయ, న్యాయవర్గాల్లో సంచలనంగా మారింది. ఇక.. బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ సందర్భంగా కూడా ఈ దుష్ప్రచారంపై జస్టిస్ మాధవీదేవి విచారం వ్యక్తం చేశారు. కేసు విచారణను తాను కొనసాగించడంపై ఎవరికైనా చిన్నపాటి అభ్యంతరం ఉన్నా వెంటనే చెప్పాలని, విచారణ నుంచి తప్పుకోవడానికి వెనుకాడబోనని స్పష్టం చేశారు.విచారణ ప్రారంభానికి ముందే న్యాయమూర్తి.. ఈ కేసులో వాదనలు వినిపించడానికి వచ్చిన న్యాయవాదులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. బాధితురాలి తరపు సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వరరావు, పిటిషనర్ తర ఫు న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూ డా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. 'మీలో ఎంతమంది సోషల్ మీడియాలో ఉన్నారు? అకడ జరుగుతున్న స్మియర్ క్యాంపెయిన్ (దుష్ప్రచారాన్ని) గమనించారా?అని జస్టిస్ మాధవీదేవి ప్రశ్నించారు. తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తూ, తప్పుడు ఉద్దేశాలను ఆపాదిస్తూ ప్రచారం జరగడం బా ధాకరమని వాపోయారు. 'కొందరు నన్ను ప్రభావితం చేస్తున్నారంటూ తప్పు డు ప్రచారం చేస్తున్నారు. నాకు ఆశ చూ పుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి' అంటూ ఆవేదన వ్యక్తంచేశారు.